

దుమ్ముతో వాహనాలు, రోడ్డు కనిపించడం లేదు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు పెద్దగుట్ట వద్ద జాతీయ రహదారి విస్తరణ పనులతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఫోర్‌లేన్ పనులు జరుగుతుండడంతో డైవర్షన్లు ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న రోడ్డు పక్కన మట్టిరోడ్డుపై వాహనాలు వెళ్తుండటంతో దుమ్ము లేస్తోంది. నీరు చల్లించకపోవడంతోవాహనాలు, రోడ్డుకనిపించడంలేదు. అధికారులు స్పందించి నీరు పట్టించేలా చర్యలు తీసుకోవాలని వాహన దారులు, ప్రయాణికులు కోరుతున్నారు.



కన్నాపూర్‌లో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

రోడ్డుపై ధాన్యం.. ప్రమాదాలకు నిలయం

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో సీసీరోడ్డుపై రైతులు ధాన్యం ఆరబోస్తున్నారు. మండలంలోని గద్దపాక, రాజాపూర్, ఆముదాలపల్లి, కొత్తగట్టు గ్రామాలలో రైతులు వరిధాన్యాన్ని రోడ్డుపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహన దారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డుపై ధాన్యం ఆరబోయకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.



మండుటెండలో 'ఉపాధి' పనులు

శంకరపట్నం: మండలంలోని మక్త గ్రామంలో ఉపాధిహామీ కూలీలు సోమవారం ఎండలోనే పనులు చేశారు. పొట్టకూటి కోసం కూలీలు ఎండ తీవ్రత ఎంత ఉన్నప్పటికీ లెక్క చేయలేదు. ఇటీవల డీఆర్డీవో ఎండలో పనిచేయొద్దని ఆదేశించినా కూలీలకు అధికారులు అవగాహన కల్పించకపోవడంతో మండుటెండలోనే పనిచేస్తున్నారు.

క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



రంగాపూర్‌లో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఈవో

హుజూరాబాద్‌రూరల్: రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఏఈవో సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని రంగాపూర్, ఇప్పలనర్సింగాపూర్, దమ్మక్కపేటలోని సోమవారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.దళారులకు ధాన్యం అమ్మి ఇబ్బందులకు గురికావద్దన్నారు. వెంట హుజూరాబాద్ సొసైటీ సీఈవో వివేకానంద, డీసీఎంఎస్ ఇన్‌చార్జి ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని వరంగల్-కరీంనగర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల వివరాలు... కరీంనగర్ నుంచి హుజూరాబాద్‌వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు హుజూరాబాద్‌నుంచి సింగాపూర్ వైపు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్, శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి మేఘనకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మద్యం పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు. పట్టణంలోని హన్మడ్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బెల్టు షాపు నిర్వహిస్తుండగా సోదాలు నిర్వహించి రూ.2,880 విలువ చేసే మద్యం పట్టుకొని కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



స్వరూపకు నగదు అందిస్తున్న రాజిరెడ్డి, సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు మాతంగి రాజయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబానికి సోమవారం సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు రాజయ్య భార్య స్వరూపకు రూ.82,468 అందించారు. కార్యక్రమంలో సైదాపూర్ పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్, ఉపాధ్యక్షుడు మాద్యర స్వామి, పాలకవర్గ సభ్యులు కొంకట బాలయ్య, ముత్యాల ఓదెలు, విజ్జగిరి సంపత్, కత్తుల శ్రీనివాస్, మామిడి వెంకటయ్య, మామిడి లక్ష్మణ్, వామసాని వేణు, కీసర వెంకటేశ్,దరిపెల్లి రమేశ్, అనగోని వీరన్న, పెండెల గురువయ్య పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జైలు

కరీంనగర్ క్రైం: పట్టణంలో మద్యం తాగి, వాహనాలు నడుపుతూ పట్టుబడిన 21 మందిని కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. వీరిలో ముగ్గురికి 5 రోజులు, నలుగురికి 3 రోజుల జైలుశిక్ష, రూ.35,500 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్లా ఖాన్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

మానకొండూర్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో సీఐ మాదాసు రాజ్‌కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు శాంతియుతంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నారంలో కేంద్ర బలగాలు, పోలీసుల కవాతు

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని హుజూరాబాద్‌రూరల్ సీఐ వెంకట్ సూచించారు. సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. అభ్యర్థులను స్వేచ్ఛగా ప్రచారం చేసుకోనివ్వాలని, అడ్డుకుంటే ఉపేక్షించమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధిచెప్పాలి

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని మధురానగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హామీలు, బీజేపీ రాజకీయాలతో ప్రజలు విసుగు చెందారని రెండు పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. కరీంనగర్ పార్లమెంటును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన వినోద్‌కుమార్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఐదేళ్లలో ఎంపీగా బండి సంజయ్ చేసిందేమి లేదన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మానకొండూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మానకొండూర్ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణపై సోమవారం డెమో నిర్వహించారు. వాటర్ ద్వారా అగ్ని ప్రమాదాలను ఏ విధంగా ఆర్పివేయాలో ప్రజలకు వివరించారు. అలాగే కరపత్రాలు, గోడప్రతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ భూదయ్య, ఫైర్ సిబ్బంది గోపాల్‌రెడ్డి, ధర్మ్, వినోద్‌కుమార్, మధు, సంతోష్‌కుమార్, శివకుమార్, వేణుగోపాలస్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



మాట్లాడుతున్న ఆర్డీఓ రమేశ్‌బాబు

ఇల్లందకుంట: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో 15 నుంచి 27వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆర్డీఓ రమేశ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్‌జీతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఓ కందుల సుధాకర్, ఎంపీడీఓ పుల్లయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు, సీఐ కిశోర్, ఎస్సైలు రాజ్‌కుమార్, తోట తిరుపతి, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వానపత్రిక ఆవిష్కరిస్తున్న గ్రామస్తులు

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామంలో 17న నిర్వహించే శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామస్తులు సోమవారం ఆవిష్కరించారు. అంగరంగ వైభవంగా నిర్వహించే కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తోట కోటేశ్వర్, శ్రీమల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్ వరాల పర్శరాములు, సహకార సంఘం డైరెక్టర్ పురంశెట్టి బాలయ్య, రాజయ్య, మల్లేశం, పర్శరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కళ దినోత్సవం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో ప్రపంచ కళ(వరల్డ్ ఆర్ట్ డే) దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మానవ హక్కుల వేదిక నాయకులు డాక్టర్ తిరుపతయ్య, భారత నాస్తిక సమాజం ప్రతినిధి జీడి సారయ్య హాజరై మాట్లాడారు. మదిలోని భావాలకు కుంచెతో అందమైన రూపం ఇచ్చేది చిత్రకళ అని కొనియాడారు. చిత్రకళ చాలా పురాతమైన గొప్పకళ అని, కళాకారుల గీసినచిత్రాలు, ప్రదర్శన అందరి మనుస్సులను హత్తుకుంటుందన్నారు. అనంతరం పలువురు చిత్రాకారులను శాలువాతో సన్మానించారు. ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు), ఎస్ఆర్‌కె అధినేత మారుతి, దీకొండ రాజేందర్,చిత్రాకారులు భువనేశ్వర్, బ్రహ్మం, కమల్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న చిత్రాకారులు ,అతిథులు

చలివేంద్రం ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కేడీసీసీ ఎదుట ఖాతాదారులకు మేనేజర్ స్రవంతి చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వీరస్వామి, సూపర్‌వైజర్ విజయానంద్, రైతులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్రవంతి

స్కిల్స్‌తోనే మెరుగైన భవిష్యత్



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ శంకర్

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు స్కిల్స్‌ను పెంపొందించుకుంటేనే మెరుగైన భవిష్యత్ ఉంటుందని కిట్స్ కళాశాల డైరెక్టర్ కె. శంకర్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై జాతీయ స్థాయి శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఇతరులకు అర్థమయ్యే రీతిలో వ్యక్తపరచడానికి స్కిల్స్ నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు టెక్నాలజీ రంగంలో రాణించాలని, స్కిల్స్‌ను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ప్రయోగాలు చేయాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈసీఈ డీన్ అకాడమిక్ డాక్టర్ బి.రమేశ్, సమన్వయకర్తలు శ్యాంసుందర్, గౌరి వుండలిక్, రిజిస్ట్రార్, హ్యుమానిటీస్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్వర్‌రావు, వివిధ విభాగాధిపతులు తదితరులు ఉన్నారు.

19 నుంచి డిగ్రీ ఆరో సెమిస్టర్ పరీక్షలు

హుజూరాబాద్‌రూరల్: డిగ్రీ తృతీయ సంవత్సర ఆరో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి ఆదేశాలు జారీ చేశారని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమకుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరణ



సింగిడి పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో సింగిడి వాల్‌పోస్టర్‌ను ప్రిన్సిపాల్ వీవీఎన్ హనుమకుమార్ సోమవారం ఆవిష్కరించారు. 20, 21వ తేదీల్లో ఓయూలో సింగిడి పేరిట సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరు కావాలని ఏబీవీపీ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి గోస్కుల అజయ్, సంయుక్త కార్యదర్శి తేజ, అభిషేక్, కన్వీనర్ సత్యనారాయణ, కో-కన్వీనర్ శనిగరపు అజయ్, సోషల్ మీడియా కన్వీనర్ ఓం ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ సబ్‌రిజిస్ట్రార్‌పై రిజిస్ట్రేషన్లశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

హుజూరాబాద్: హుజూరాబాద్ సబ్‌రిజిస్ట్రార్ ఎండీ మక్బూల్‌అలీ అవినీతి బాగోతంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్లశాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఫిర్యాదు చేసినట్లు జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. భూ రిజిస్ట్రేషన్ ఫీజు కంటే సబ్‌రిజిస్టర్ ఫీజు ఎక్కువ అవుతుందని, డబ్బులు ఇచ్చిన వారికి ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నాడని, ఆయన చేసిన రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రామడుగు ఎంపీపీగా జవ్వాజీ హరీశ్



హరీశ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



ఎన్నిక పత్రాన్ని అందుకుంటున్న జవ్వాజీ హరీశ్

రామడుగు: రామడుగు ఎంపీపీగా వన్నారం ఎంపీటీసీ (కాంగ్రెస్) జవ్వాజీ హరీశ్‌ను మండలంలోని ఎంపీటీసీలు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత ఎంపీపీ కలిగేటి కవిత(బీఆర్‌ఎస్)పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో అధికారులు నూతన ఎంపీపీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. సోమవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో సమావేశమైన ఎంపీటీసీలు ఎంపీపీగా జవ్వాజీ హరీశ్‌ను ప్రతిపాదించారు. ఎన్నికల నిర్వహణాధికారిగా వ్యవహరించిన డీఆర్‌డీవో పీడీ శ్రీధర్ ఎంపీపీగా హరీశ్‌ను ప్రకటించి తర్వాత ఎన్నిక పత్రం అందజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్ తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతతు తీసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, తవుటు మురళీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వన్నారం, కొక్కెరకుంట గ్రామస్తులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. అనతరం హరీశ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌కు.

రామడుగు ఎంపీపీ పదవి బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ వశమైంది. ఎంపీపీగా కలిగేటి కవితను ఎన్నుకున్న ఎంపీటీసీలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన వన్నారం ఎంపీటీసీ హరీశ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం.

సత్యంగౌడ్‌కు జాతీయస్థాయి పురస్కారం

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నాగుల సత్యంగౌడ్‌కు జాతీయస్థాయి మయూరి పురస్కారం ఉగాది పండుగను పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ సంస్థ, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలోజు రాజ్‌కుమార్ అందజేశారు. సత్యంగౌడ్ సామాజిక సేవలు, రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్లో సోమవారం జాతీయస్థాయి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... సత్యంగౌడ్ పాఠశాల, కళాశాల విద్యార్థుల ప్రయోజనం, ఉజ్వల భవిష్యత్తు కోసం పాటు పడటం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా చదువుతో పాటు సమాజసేవలో భాగస్వాములై, మానవతా విలువలు పెంపొందించుకోవాలనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న ఆయన సేవలు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం సత్యంగౌడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సేవభావం అలవర్చుకోవాలని సూచించారు. స్వలాభం, సంతృప్తి ప్రధానం కాదని, సాటి మనిషి మేలు కోరడంలోనే మానవత్వం దాగి ఉందన్నారు.



పురస్కారం అందజేసి సన్మానిస్తున్న ప్రముఖులు

మోదీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

జమ్మికుంట: ప్రధాని మోదీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీజేపీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌కు మద్దతుగా మండలంలో మడిపల్లి గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ నాయకుడు మట్టపవ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ను మళ్లీ గెలిపించాలని ప్రజలను కోరారు.

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రం, శ్రీనివాసనగర్‌లో బీజేపి కార్యకర్తలు బండి సంజయ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు, స్టిక్కర్లను పంపిణీ చేశారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్‌లో బండి సంజయ్ గెలిపించాలని కోరుతూ నాయకులు ఇంటింటా ప్రచారు నిర్వహించారు.

అధికార పార్టీకి అభ్యర్థి కరువు

గంగాధర: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కరువయ్యాడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు బొడిగె శోభ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో నాయకులతోకలిసి ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కేంద్రంలో రెండుసార్లు అధికారంలో ఉండి అవినీతిలేని పాలన, అభివృద్ధితో పాటు శక్తివంతమైన దేశంగా మోదీ గుర్తింపు తెచ్చాడని అన్నారు.



గంగాధర: ప్రచారం చేస్తున్న బొడిగె శోభ

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో ఎంపీ బండి సంజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి పనుల వివరాలను తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు.

చిగురుమామిడి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని హుస్నాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్‌తో కలిసి ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు